విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 14, జూలై 2023

ప్రభుత్వ నిబంధనలు పాటించని శాంజో స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

విశాలాంధ్ర-డోన్ : ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తమ సొంత నిబంధనలు పెట్టుకొని ఇష్టానుసారం అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న శాంజో స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగరత్నం డిమాండ్ చేశారు.గురువారం స్థానిక శాంజో పాఠశాల ముందు ధర్నా నిర్వహించి పాఠశాలకు వచ్చిన మండల విద్యాశాఖ అధికారి 2 కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఫీజులు వన్ టైం సెటిల్మెంట్ మాదిరి మొత్తం ఫీజు ఒకటేసారి కట్టాలని అలా కట్టలేకపోతే పాఠశాల నుంచి వెళ్ళిపోవచ్చని విద్యార్థుల తల్లిదండ్రులను బెదిరించడం సరికాదన్నారు.ఆ పాఠశాల హెచ్ఎం కు ప్రభుత్వ నిబంధనలు తమకు వర్తించవున్నట్లు ఉన్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ పాఠశాలకు సంబంధించిన చర్చికి వెళ్లిన విద్యార్థులకు మాత్రమే 50% ఫీజు రాయితీ కేటాయిస్తామని చెప్పడం పాఠశాలలో మత ప్రచారం చేస్తున్నట్లుగా ఉందని దీనిపైన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బుక్స్ ఫీజులను కూడా సొంత సిలబస్ తయారుచేసి బుక్స్ ప్రింట్ తీసి అమ్మడం అక్రమార్జన లో భాగమన్నారు. పాఠశాలలో సేవా కార్యక్రమాల పేరుతో బుక్స్ యూనిఫామ్ రూపంలో ఫీజులు వసూలు చేయడం అక్రమ దందాకు హెచ్ఎం తెరలేపారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు ఈ పాఠశాల పైన సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వం నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డోన్ ప్రధాన కార్యదర్శి రామ మోహన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోజ్,నాయకులు రవి, ధనుష్, శ్రీధర్ రెడ్డి, రఘు, శీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

అమ్మఒడి పేదలకు అందలేదు

విశాలాంధ్ర - నంద్యాల : జగన్ మామ మాకు అమ్మ ఒడి ఏది అమ్మ ఒడి పథకం అందరికీ వర్తింపచేస్తానని ఇంతవరకు మాకు అమ్మఒడి రాలేదని జగన్మోహన్ రెడ్డిని బడి ఈడు పిల్లలు అడుగుతున్నారని సీపీఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవరత్నాల్లో భాగంగా ఆర్భాటంగా తీసుకున్న అమ్మ ఒడి పథకం పేదలకు అందడం లేదన్నారు. పేద ప్రజలు మా జగనన్న ఉన్నాడు మా పిల్లలను చదివిస్తాడని ఎన్నికలలో గెలిపిస్తే ఈ నాలుగున్నర సంవత్సరములు మొదటి సంవత్సరం కొంత, రెండవ సంవత్సరం కొంత కోత కోస్తూ అమ్మ ఒడి పథకాన్ని తూట్లు పరచడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అమ్మ ఒడి పథకాన్ని అందరికీ పడే విధంగా చూసుకోవాలన్నారు.

ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మవద్దు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పట్టణంలోని 2, 20, 23 వార్డులలో అర్బన్ కాలనీ లోని సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లడుతూ కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రాలు, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, మరణ ధ్రువీకరణ పత్రం, భూ కొనుగోలు అనంతరం ఆన్లైన్లో నమోదు, ఆన్లైన్లో భూమి వివరాల నమోదులో మార్పులు చేర్పులు,వివాహ ధృవీకరణ పత్రం ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డులో మొబైల్ నెంబర్ అప్డేట్, కౌలు గుర్తింపు కార్డులు,కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటా కు సంబంధించి కుటుంబ వివరాలు కొంతమంది సభ్యులు పేర్లు తొలగింపు, ఇవన్నీ అందుబాటులో ఉంటాయని దీని ప్రజలు ఉచితంగా వినియోగించుకోవచ్చని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలని ఇంకా ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండి అందని వారికి ఈ జగన్ అన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతారన్నారు. ఇంకా ఏదైనా సమస్యలు ఉన్న జగనన్నకు చెబుదాం ప్రోగ్రాం ద్వారా మీ సమస్య వివరంగా తెలియజేయాలని ప్రజలకు తెలియజేశారు.ప్రజలకు మంజూరైన పత్రాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లకు సంబంధించిన పత్రాలను ప్రజలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆసియా, వైస్ చైర్మన్ రాజగోపాల్, పార్టీ, టౌన్ పార్టి ప్రెసిడెంట్లు సయ్యద్ మీర్, కౌన్సిలర్లు పార్వతి, శంకర్, రంగస్వామి, వువ్వాడి భాస్కర్, విజయ్ చౌదరి, ప్రకాష్, సుల్తాన్, కమిషనర్ శ్రీనివాస రావు, జే సి ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు డిగ్రీ కళాశాలలు బంద్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ తాలూకాలోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యా లు శుక్రవారం ఒకరోజు బందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని గురువారం ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం వెల్లడించింది. గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోషియేషన్ పిలుపుమేరకు ప్రైవేట్ డిగ్రీ కళాశాల ఫీజుల తగ్గింపు నిరసనగా ఒకరోజు రాష్ట్ర వ్యాప్తంగా బందును పాటించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వారి నిర్ణయం మేరకు తాలూకాలోని అన్ని డిగ్రీ కళాశాల యాజమాన్యాలు శుక్రవారం ఉదయం 9.30నిమిషాలకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. జీవో నెంబర్ 22 కు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అందరూ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో అనంత డిగ్రీ కళాశాల అధినేత అనంతరామ సుబ్బారెడ్డి, కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భూమా శ్రీనివాసరెడ్డి, ప్రజ్ఞ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, నరసాపురం రవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి పాల్గొన్నారు.

పేదల సంక్షేమ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పేదల సంక్షేమ అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం పాటుపడు తున్నదని బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎర్రగుడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు. వైకాపా నాయకులు యాపర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ కంబగిరి స్వామి,రంగయ్య, గురివి రెడ్డి తదితరులతో పాటు ప్రజలు కార్యకర్తలు, ఎమ్మెల్యే కాటసానికి అపూర్వ స్వాగతం పలికారు.ప్రజలసమస్యలు,సంక్షేమ పథకాల అమలు సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు.ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందనివారు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి లబ్ధి పొందాలని కోరారు. కుల మత ప్రాంతాల పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపాను మళ్లీ గెలిపించి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రచార అధ్యక్షుడు పేరం సత్యనారా యణ రెడ్డి, నాయకులు ఎస్ రామిరెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి,నీలం సంజీవ్ కుమార్ రెడ్డి, పెద్దవెంత్రుల వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచులు గురువిరెడ్డి, రామాంజనేయులు,ఈశ్వరయ్య, తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, ఏపీవో గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రతి ఒక్క షేడ్ నెట్ నర్సరీ నిర్వాహకులు తప్పనిసరిగా రిజిస్టర్లు నిర్వహించాలని ఉద్యాన అధికారి నరేష్ కుమార్ రెడ్డి కోరారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం చాగలమర్రి పట్టణంలోని వివిధ నర్సరీలను పరిశీలించి అనంతరం మూడవ రైతు భరోసా కేంద్రంలో నర్సరీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నర్సరీ నిర్వాహకుడు తప్పనిసరిగా నారు కొనుగోలు, విత్తన కొనుగోలు రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అలాగే రైతులకు నారు అమ్మిన సమయంలో కచ్చితంగా బిల్లు బుక్ ను నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్ఎ ఫరూక్ నర్సరీ నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యార్థుల కడుపు కొట్టిన జగన్ ప్రభుత్వానికి పతనం తప్పదు

విశాలాంధ్ర- నందికొట్కూర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయకుండా ఇంటర్ విద్యార్థుల కడుపు కొట్టిన జగన్ ప్రభుత్వానికి పతనం తప్పదని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహానంది అన్నారు. గురువారం స్థానిక పటేల్ సెంటర్ నందు తాలూకా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నందికొట్కూరు పట్టణంలోని పటేల్ సెంటర్ సర్కిల్లో ధర్నా నిర్వహించడం జరిగిందనారు.అయితే గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమల్లో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన పథకాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్ధాంతరంగాజీవో తీసుకొచ్చి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగు తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎత్తివేయడం ఎంతవరకు సమాజ సమని వారన్నారు. అయితే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎత్తి వేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి చదువుకోవడానికి పట్టణ ప్రాంతాలకు వచ్చేటువంటి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆలోచన చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు యధావిధిగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు అందరినీ కలుపుకొని ప్రత్యక్ష కార్యక్రమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు బి. వీరేంద్ర, దినేష్, వినోదు, చిన్న, రాజు, అనిల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష లక్ష్యం

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిం దని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని సచివాలయం -1లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొ ట్కూరు ఎమ్మెల్యే తోగుర్ ఆర్థర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ11రకాల ధ్రువీకరణ పత్రాలు అందించడం జరుగు తుందన్నారు. ప్రజలకు నూటికి నూరు శాతం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యొక్క ముఖ్య లక్ష్యం అని వారు అన్నారు. ప్రజలకు మంజూరైన ధ్రుపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రజలకు అందజేశారు.తహశీల్దార్ పుల్లయ్య యాదవ్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యశర్మ, ఏపీవో గౌరీ బాయ్, వెలుగు ఏపిఎం అంబమ్మ, ఆర్ ఐ ఓ రంగారెడ్డి,ఏఈలుబషీర్,నాగేంద్రపంచాయతీ కార్యదర్శి శాంతయ్య, గ్రామ సర్పంచ్ మొట్టె బాలయ్య, ఎంపీటీసీలు వెంకటమ్మ, కృపాకర్ వైసీపీ ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు దిలీప్ రాజు, నాయకులు జంగాల పెద్దన్న, శివానందరెడ్డి దేవ సహాయం, కిరణ్ కుమార్ రెడ్డి , ఎర్రన్న, మల్లయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ లీగల్ సెల్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలో గురువారం వైఎస్సార్సీపీ లీగల్ సెల్ కార్యాలయాన్ని ఎమ్మెల్యేలు శిల్పారవిరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డిలు ఘనంగా ప్రారంభించారు. లీగల్ సెల్ ద్వారా పార్టీలకు, వర్గాలకతీతంగా ప్రజలకు న్యాయసేవలను అందించాలని,వైసీపీ బలోపేతానికి కృషిచేయాలని ఎమ్మెల్యే శిల్పారెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలువేసి, జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం వైసీపీ లీగల్ సెల్ కార్యాలయాన్ని వారు ఘనంగా ప్రారంభించారు. మ్మెల్యేలు మాట్లాడుతూ వైఎస్సార్పార్టీ బలోపేతానికి, పార్టీకి ఎల్లవేళలా అండగా నిలిచిన లీగల్సెల్ అడ్వకేట్స్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నాడు ఉప ఎన్నిక సందర్భంగా అధికార పార్టీనుండి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనడం జరిగిందని అటువంటి పరిస్థితిల్లో లీగల్సెల్ నాయకులు, సభ్యులు అండగా నిలిచారన్నారు. జిల్లా వైఎస్సార్సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, నంద్యాల పట్టణ వైఎస్సార్సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాప్రెడ్డి, నంద్యాల జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయశేఖర్రెడ్డి, సభ్యులు సీనియర్ అడ్వకేట్లు కృష్ణారెడ్డి, నంద్యాల పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివనాగిరెడ్డి, యువ అడ్వకేట్లు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో అగ్రీ టెస్టింగ్ ల్యాబ్

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్ : పట్టణంలో నూతనంగా నిర్మించిన డా. వైయస్సార్ అగ్రీ టెస్టింగ్ ల్యాబ్ భవన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశైల నియోజకవర్గ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి హాజరైయారు.మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లా ల్యాబ్లు 4ప్రాంతీయ కోడింగ్ కేంద్రాలను, 147 అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో అగ్రి ల్యాబ్లు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం రూ. 213.00 కోట్లను బడ్జెట్ లో కేటాయించి ఖర్చు చేయడమైనదన్నారు. మన ఉమ్మడి కర్నూలు జిల్లాకు 13ప్రయోగశాలలు ఏర్పాటు చేయడమైనదన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలోనినాలుగు మండలాలైన అత్మకురు, వెలుగోడు, బండి అత్మకురు, మహానంది రైతులకు మన అత్మకురులో ఈ ప్రయోగ శాల ఏర్పాటు చెయడమైనదన్నారు. ఈ ప్రయోగశాలలో ముఖ్యంగ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు నాణ్యత పరీక్షించడం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు ఆర్ బి కె ల ద్వారా సరఫరా, పంట దిగుబడి పెంచడం, రైతుకు సాగు ఖర్చును తగ్గించడం, పంట వేయుటకు ముందే నాణ్యత పరీక్షించడానికి అగ్రి ల్యాబ్లు రైతులకు అందుబాటులో ఉంటాయన్నారు.శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వి. భరత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమారి. డా. మారుఫ్ ఆసియా, మున్సిపల్ వైస్ చైర్మన్ పువాడి దివ్య భాస్కర్, రాజగోపాల్, షేక్ ఖైరున్ బి, 19 వార్డు కౌన్సిలర్, ఆత్మకూరు, మార్కెట్ కమిటి చైర్మన్ మన్నెం బాలస్వామి యాదవ్, జడ్.పి.టీ.సిజి.శివశంకర్ రెడ్డి,ఎం.పి.పి, ఆత్మకూరు నల్లకాల్వ తిరుపాలమ్మ , డిఎఎబి మెంబర్ వై. యస్. ఆర్. సి.పి మండల కన్వినర్ రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు చైర్మన్ వి. కొండల్ రావు, టౌన్ ప్రసిడెంట్ యస్. మీర్, పాక్స్, ఆత్మకూరు ప్రసిడెంట్ సురేశ్, అర్బన్ ఆర్. బి. కె. చైర్మన్ బైరాపురం మహెబుబ్ భాషా, ఆర్డిఒ దాస, డీఎస్పీ, ఆత్మకూరు, వెలుగోడు, బండి అత్మకురు,మహనంది ఎంపీపీ, జడ్పిటిసి, సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఆంజనేయ, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, నాలుగు మండలాల రైతులు పాల్గొన్నారు.

యూనిఫామ్ సివిల్ కోడ్ వ్యతిరేకించాలి

విశాలాంధ్ర - నంద్యాల : యూనిఫామ్ సివిల్ కోడ్ ను వ్యతిరేకించాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఉపాధ్యక్షుడు రఫీయుద్దీన్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి సలాం మౌలానా, జానో జాగో జాతీయ కార్యదర్శి సయ్యద్ మహబూబ్ బాషా మాట్లాడుతూ భారతదేశమంతటా ఒకే సివిల్ కోడ్ వినడానికి బాగానే ఉంటుందని, ఒకేదేశంలో ఉన్న వాళ్ళకి ఒకే సివిల్ కోడ్ ఉండాలని ప్రభుత్వ వాదన. యుసిసి లేకపోవడం వల్ల దేశానికి ఏమైనా హాని జరిగిందా? ఎన్నో భాషలు, ఎన్నో సంస్కృతుల, ఎన్నో కులాలు, జాతులు, మతాలని, అయినా దేశం చీలిపోలేదని, ఎవరికి హాని జరగలేదని వారు పేర్కొన్నారు. అప్పుడే నార్త్ ఈస్ట్, గిరిజనులను దీన్నుండి తప్పించారని, అంటే ప్రభుత్వం ఎందుకు తలపెట్టిందో ఈ పాటికి అర్థమవ్వాలని, సమాజాన్ని చీల్చి నెగ్గాలని ప్రణాళిక అన్నారు. ఇంకా గుళ్లోకి దళితులని అక్కడక్కడ రానివ్వటం లేదని, ఒక్కో మతానికి ఒకో సంప్రదాయం ఉంటుందని, పైగా మనది హిందూ దేశం కాదని, భారత దేశం లౌకిక వాదం. కాబట్టి యుసిసిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ప్రతి పక్షాలన్ని వ్యతిరేకించాలని వారు కోరారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థినీలు

విశాలాంధ్ర - బనగానపల్లి : రవ్వలకొండ ఏపీ మోడల్ స్కూల్ నందు పదవ తరగతి పూర్తి చేసిన ఇద్దరు విద్యార్థినీలు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రామలక్ష్మి తెలిపారు. వీరిలో లక్ష్మీ నిహారిక పదవ తరగతి నందు 566 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలవగా మీరాబాయి 542 మార్కుల సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరు ఇద్దరూ ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ రామలక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

టీడీపీతోనే భవిష్యత్‌కు గ్యారంటీ

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : రాష్ట్ర ప్రజలకు టీడీపీ తోనే భవిష్యత్తుకు గ్యారంటీ అని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి ధర్మారం సుబ్బా రెడ్డి అన్నారు. గురువారం జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో పాణ్యం నుండి బేతంచెర్ల మండలంలోకి బస్సు యాత్ర ప్రవేశించింది. మండలంలోని సిమెంట్ నగర్ నుండి బైక్ ర్యాలీపై బేతంచెర్ల వరకు వచ్చిన బస్సు చైతన్య యాత్ర లో భాగంగా సూపర్ సిక్స్ అనే మినీ మ్యానిఫెస్టోలో పొందు పరిచిన అధినేత చంద్రబాబు ఆదేశాలతో ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.. ప్రస్తుత అధికార ప్రభుత్వం అవినీతి మయం అయ్యిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ లో భాగంగా మహా శక్తి పథకం లో 3 గ్యాస్ సిలిండర్లు,రైతులకు అన్నదాత పథకం,బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి మంచి నీటి పథకం, పూర్ టూ రిచ్ పథకం, యువతకు యువగళం కింద రూ.3 వేలు నిరుద్యోగ భృతి,వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నామని ప్రజలు విజ్ఞత తో ఆలోచించి, వైసీపీని ఇంటికి పంపించాలన్నారు. బస్సు యాత్ర లో మాజీ మంత్రి ఫరూక్, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి.జనార్ధన్ రెడ్డి,యువ నాయకులు జగత్‌విఖ్యాత రెడ్డి,మాండ్ర శివానంద రెడ్డి,మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య,పట్టణ కార్యదర్శి షేక్షవలి చౌదరి, రాష్ట్ర ఎస్టీ, క్రిస్టియన్ సెల్ కార్యదర్శులు రవీంద్ర నాయక్, మేకల నాగరాజు,మాజీ జడ్పీటీసీ బుగ్గన ప్రసన్న లక్ష్మీ,పోలూరు బ్రదర్స్‌రాఘవ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,అధిక సంఖ్యలో టీడీపీ శ్రేణులు, అభిమానులు,కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

సురక్షతో ప్రజలకు విలువైన సేవలు

విశాలాంధ్ర - వెలుగోడు : జగనన్న సురక్షతో ప్రజలకు విలువైన సేవలు అందించడం జరుగుతుందని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రేగడగూడూరు గ్రామంలో "జగనన్న సురక్ష" కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీశైలం శాసన సభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా 11 రకాల సర్టిఫికెట్స్ ను ప్రజలకు అందిస్తూ ఇతర సమస్యల కొరకు "జగనన్నకు చెబుదాం" అనే ప్రత్యేక డెస్క్ ను ఏర్పాటు చేసి ప్రజలకు ఎంతో విలువైన సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపినిచ్చారు.667 అప్లికేషన్స్ రాగా అందులో నేడు 659 మందికి సర్టిఫికెట్స్ అందించడం జరిగిందని ఎంపిడిఓ అమానుల్లా తెలిపారు. మిగిలిన వాటిని కూడా విచారణ చేసి త్వరగతిన ప్రజలకు అందిస్తామని అన్నారు. తహశీల్దార్ నారాయణ రెడ్డి, శ్రీశైలం వైస్సార్సీపీ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర రెడ్డి , రేగడ గూడూరు నాయకులు అంబాల ప్రభాకర రెడ్డి, దేశం తిరుపేమ్ రెడ్డి , నందిరెడ్డి గారి రామిరెడ్డి మండల వైస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

లబ్ధిదారులకు ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణం రెండవ గ్రామ సచివాలయంలో బనగానపల్లె ఎంపిడిఓ శివ రామయ్య అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరై లబ్ధిదారులకు 11రకాల ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను లబ్ధిదారులకు ఉచితంగా అందచేశారు.అనంతరం లబ్ధిదారులను ఉద్దే శించి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11రకాల సేవలను వైయస్సార్ ప్రభుత్వం ఉచితంగా ఈ నెల చివరి ప్రజలకు అందిస్తున్న ట్లు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.అనంతరం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ మానస అధ్యక్షతన ఎంపీడీవో శివరామయ్య ఆధ్వర్యంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. వివిధ శాఖల అభివృద్ధి ప్రణాళిక పై చర్చించడం జరిగింది.సమావేశంలో తీర్మానించిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ప్రజాప్రతినిధిల కు సూచించారు.ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ,బనగానపల్లె పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ,గ్రామీణ నీటి సరఫరా డివిజనల్ ఇంజినీర్ ఉమాకాంత్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎఈ వెంకటరమణ, సాయి కృష్ణ, హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, ఏపీయం తిరుపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,ఈసారి ఎల్లయ్య, పట్టణ వైయస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు,గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు,గృహ సారథులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: స్థానిక మోడల్ స్కూల్లో గత ఏడాది పదవ తరగతి విద్యనభ్యసించిన కావ్యశ్రీ వైస్సార్ కడప జిల్లాలోని ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీకి ఎంపిక అయినట్లు ప్రిన్సిపల్ నూర్జహాన్ తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ మండలంలోని ఇంజేడు గ్రామానికి చెందిన కావ్యశ్రీ 2022-23 విద్యా సంవత్సంలో పదవ తరగతి ఫలితాల్లో 561 మార్కులు సాధించిందన్నారు. విద్యార్థిని ట్రిబుల్ ఐటీకి దరఖాస్తు చేయగా ఎంపిక కావడం జరిగిందన్నారు విద్యార్థిని కావ్యశ్రీని ప్రిన్సిపల్, అధ్యాపక బృందం అభినందించారు.

బాల్యవివాహాలను వ్యతిరేకించాలి

విశాలాంధ్ర - నంద్యాల : బాల్య వివాహాలను వ్యతిరేకించి బంగారు భవిష్యత్తుకు బాలికలు అడుగులు వేయాలని రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం శ్రీ రామకృష్ణ పిజి కళాశాల ఆడిటోరియంలో ఐసిడిఎస్, ఎన్సిసి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన బాల్య వివాహాలపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలనాడు సాంఘిక దురాచారాల దృష్ట్యా, ఆర్థిక అసమానతలు దృష్ట్యా చిన్న పిల్లలకు వివాహాలు చేసేవారని, నేడు అలాంటి పరిస్థితులు దాదాపు తగ్గిపోయాయన్నారు. కావున ఏ కారణం చేతనైనా బాల్యవివాహాలు చేస్తే సున్నితంగా తిరస్కరించి మీ కలలపై మీ బంగారు భవిష్యత్తుపై వారిని చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, వక్తలుగా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, వరల్డ్ విజన్ తిరుపతిరావు, ఐసిడిఎస్ సిడిపిఓలు చంద్రకళ, పద్మావతి, విజయ, ఎన్ సిసి జిల్లా కోఆర్డినేటర్ విజయకుమార్,జెస్సి, రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రమణమ్మ, రామారావు సుమారు 500 మంది బాలికలు ఇందులో పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

విశాలాంధ్ర - డోన్ రూరల్ : గురువారం మండలం లోని వెంకటాపురం గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఆర్థికశాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ కమలాపురం రేగటి రాజశేఖర రెడ్డి, జెడ్పీటీసీ రాజకుమార్, వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్రుడు హాజరై వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధ్రువీకరణ, డేట్ ఆఫ్ బర్త్, మరణ ధ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, వంటి 11 సర్వీసులు ఈ క్యాంపులలో ఉచితంగా అందజ యడం జరిగిందనీ తెలిపారు.వెంకటపురం సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ గట్టు సుంకన్న,వైసీపీ నాయకులు మధుసూధన్ రెడ్డి, అబ్బిరెడ్డి పల్లె శ్రీనివాస రెడ్డి,ఎల్‌వెంకటరాముడు, చెన్నయ్య, చంద్ర శేఖర్, బొంతిరాల్ల సురేంద్ర చిన్ననాయుడు,ఎంఆర్‌ఓవిద్యాసాగర్ ఎం.డి.ఓ శ్రీనివాసులు, ఈ.ఓ .అర్.డివరప్రసాద్‌రావు జాతీయ బిసి సంక్షేమ సంఘం వైఎస్ఆర్సిపి.పార్టీ. సోషల్.మీడియా.కో.కన్వీనర్ అధికారులు, సచివాలయం సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూల్ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ పారిశుద్ధ కార్మిక సంఘం నాయకులు గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ జి.భార్గవ తేజను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటిలు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా దీర్ఘకాలికంగా ఉన్నాయని, పలుమార్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐట యుసిగా వినతిపత్రాలు సమర్పిం చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారుల స్పందించి అవుట్సోర్సింగ్ కార్మికులకు గత రెండు మాసాలుగా బకాయి వద్ద మెడికల్ అలవెన్స్, అర్యర్స్ ను ఇప్పించాల న్నారు. యూనిఫామ్ బట్టలను రెగ్యులర్ కార్మికుల వాలే ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా ఇప్పించాలని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా యూని ఫాం బట్టలు, కొబ్బరి నూనె సబ్బులు చెప్పులను ఇవ్వాలని,2018పిఆర్సి, డి.ఎ, ఆర్యయార్స్‌ను తక్షణమే చెల్లించాలని అన్నారు. రెగ్యులర్ కార్మికులకు బకాయి పడ్డ యూనిఫామ్ బట్టలు,స్టిచ్చింగ్ చార్జీలు, కొబ్బరి నూనె సబ్బులు చెప్పులను వెంటనే ఇప్పించాలని, ప్రతి ఆదివారం రెగ్యులర్ కార్మికులకు సంతోషంగా కుటుంబాలతో జడిపేందుకు పూర్తి సెలవులు ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు. సమస్యలు సకాలంలో పరిష్కారం కాకుంటే ఉద్యమాలు నిర్వహిస్తామనిహెచ్చరించారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శిజి. చంద్రశేఖర్, ఏపీమున్సిపల్‌వర్కర్స్‌యూనియన్ జిల్లా కార్యదర్శి పులగంమద్దిలేటి,కార్మికులు పార్వత మ్మ,సాయిలు,మద్దయ్య,శ్రీరాములు, కోటమ్మ,ఆంజనేయులు,భాగ్యమ్మ,రామకృష్ణ,జాన్,సుబ్బమ్మ ఉన్నారు.

కార్పస్ ఫండ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లా పోలీసు శాఖలో పని చేస్తూ వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత పోలీసు కుటుంబా లకు ఛీఫ్ ఆఫీస్ నుండి వచ్చిన కార్పస్ ఫండ్ చెక్కులను జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం అందజేశారు. జిల్లా పోలీసుశాఖ తరపున ఎల్లప్పుడూ పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. ఇందులో జగన్ (ఎస్సై. 625) కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్‌లో పనిచేస్తూ ఇటీవల అనారో గ్యంతో మృతి చెందారు. ఈయన భార్య అంజలి దేవికి రూ.1లక్ష కార్పస్ ఫండ్ చెక్కును అంద జేశారు. ఎస్.అన్సర్ భాషా (పిసి.3262) కర్నూలు ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్‌లో పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతి చెందారు. ఈయన భార్య సన ఆఫ్రీన్‌కి రూ. 1 లక్ష కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు.

అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో దాడులు

విశాలాంధ్ర - కర్నూలు : అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు, 40మంది స్పెషల్ పార్టీ పోలీసులు బృందాలుగా ఏర్పడి గురువారం తెల్లవారుజామున కర్నూలు, శరీన్ నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.10 మంది రౌడీ షీటర్లు, ఇద్దరు ట్రబుల్ మాంగర్స్, 3ససెక్టుల ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఎరుకలి రామాంజనేయులు ఇంటిలో 2చిన్న కత్తులు స్వాధీనం చేసు కున్నారు. అదే విధంగా సరైన ధృవ పత్రాలు లేని 2 ఆటోలు,6 ద్వి చక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో కర్నూలు నాల్గవ పట్టణ ఎస్ఐలు పెద్దయ్య నాయుడు, మధుసూదన్, సునీల్, కర్నూలు తాలూకా ఎస్సైరామయ్య,స్పెషల్‌పార్టీపోలీసు బృందాలు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ వాలంటరీలకు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర -దేవనకొండ రూరల్ : ఇటీవల కాలంలో వాలంటీర్లపైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్నటువంటి నిరాధార ఆరోపణను మండల వైసీపీ కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున తీవ్రంగా ఖండించారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి పేద ప్రజలకు అండగా ఉంటూ ప్రతి పథకాన్ని గడపగడపకు చేరవేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తునటువంటి వాలం టరీలపై ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం చాలా సిగ్గుచేటన్నారు. వాలంటరీ అందరు కూడా సేవాగుణంతో జగనన్న చేస్తున్నటువంటి అభివృద్ధిలో మేము పాలుపంచుకుంటాం అనే ఉద్దేశంతో ఈరోజు వాలంటరీల ందరూ పనిచేస్తున్నారు అని అవ్వ తాతలకు ఒకటవ తారీఖు ఉదయాన్నే వారి ఇంటి దగ్గరకు వెళ్లి పెన్షన్ అందిస్తున్నది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి నాయకుడికి హుందాతనంగా ఉండాలని అప్పుడే పైకి వస్తారని ఇలా చిల్లర మాటలు మాట్లాడితే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఇకనైనా నిరాధారమైన ఆరోపణలు మానుకోవాలని ఆయన కోరారు. వైసీపీ నాయకులు మాలింగడు, మునిస్వామి, రవికుమార్, చాకలి లక్ష్మన్న, తిప్పన్న, లింగన్న,రాజశేఖర్, ఎర్రమల తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి భరోసా



విశాలాంధ్ర- పత్తికొండ : పేదల సంక్షేమానికి మరింత భరోసా కల్పిస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సచివాలయం 5, సచివాలయం 6,లలో నిర్వహించిన జగనన్న సురక్ష సదస్సుకు హాజరై లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా ఎలాంటి సర్వీస్ చార్జీలు లేకుండా 11 రకాల సేవలు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, మరణ, జనన, పొలం పట్టాదారు పాసుబుక్, వివాహ ధ్రువీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్స్ వంటి సౌకర్యాలు కల్పించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం 5,6, వార్డులలో 30 లక్షల రూపాయల వ్యయంతో పూర్తి చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలను ప్రారంభించారు.సర్పంచ్ కొమ్ము దీపిక, ఎంపీపీ నారా యణదాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మండల కన్వీనర్ కారం నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాల ఉద్యోగులు, వైసీపి నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలకు మతిభ్రమించింది

విశాలాంధ్ర - పెద్దకడబూరు : టీడీపీ నేతలకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. గురువారం పెద్దకడబూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎంపీపీ, టీడీపీ నేతల మధ్య వ్యక్తిగతంగా సవాళ్లు చేసుకొంటే దానిని రాజకీయ పార్టీలకు అంటగట్టరాదన్నారు. ఎమ్మెల్యే గెలుపుపై రెండు కోట్లు పందెం సవాల్ పై చట్టం తన పని తాను చేస్తుందని, దానికి వైసీపీ నేతలకు ముడిపెట్టి మాట్లాడడం సరికాదని హితవు పలికారు. అభివృద్ధిపై చర్చకు పిలిస్తే టీడీపీ నేతలకు ఉలుకు పలుకు లేదన్నారు. నీరు - చెట్టు ద్వారా ఎవరు ఎంత దోచుకున్నారో, ఎవరెవరిని మోసం చేసి భూములు సొంతం చేసుకొన్నారో ప్రజలకు తెలుసన్నారు. కావున ఇప్పటికైనా టిడిపి నేతలు మాట్లాడేటప్పుడు తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న,జాము మూకన్న, ముక్కరన్న, అర్లప్ప తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర- సి.బెళగల్ : మోటార్ సైకిల్ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసు కుంది. గురువారం మండల కేంద్రమైన సి. బెళగల్‌లోని కస్తూరిబా పాఠశాల సమీపంలో మోటార్ సైకిల్ ఢీకొని వెంకట్రామమ్మ (60)అనే మహిళ మృతి చెందింది.కస్తూరిబా పాఠశాల పక్కన ఉన్న తన పొలములో పంటకు మందును పిచికారి చేస్తుండగా చూసుకొని రోడ్డుకు ఇవతల వైపుల ఉన్న తన పొలమును చూసేందుకు రోడ్డు దాటుతుండగా ఓర్వకల్లు మండలం కేతవరం గ్రామానికి చెందిన షేక్ మౌలాలి అనే యువకుడు భార్య పిల్లలతో కలిసి మోటార్ సైకిల్ పై పెళ్లి పనుల నిమిత్తం పొనకలదిన్నె గ్రామానికి వెళ్తుండగా రోడ్డు దాటుతున్న వెంకట్రామమ్మను మోటార్ సైకిల్‌తో ఢీకొట్టడంతో కింద పడిపోయి తలకు బాగా దెబ్బలు తగలడంతో రక్తస్రావమైంది. అయితే చుట్టుపక్కల ఉన్న వాళ్ళు చూసి వెంటనే గమనించి ఆటోలో బెళగల్ లో ఉన్న హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యంలోనె మృతి చెందింది. మృతి చెందిన వెంకట్రామ్మకు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు.సి బెళగల్ ఎస్సై ఏసీ.పీరయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థుల బాగోగులు గాలికొదిలేసిన వార్డెన్ ప్రమీలను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : ఓర్వకల్లు మండలంలో ఉన్న సంక్షేమ బాలుర, బాలికల వసతి గృహాల విద్యార్థుల సమస్యలను గాలికోదిలేసిన వార్డెన్ ప్రమీలను తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సోమన్న,ఈ.శ్రీరాములు గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లు లోని సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని అన్నారు. వసతి గృహ విద్యార్థుల సమస్యలు పట్టించు కోకుండా, వాటిని గాలికొదిలేసి, వార్డెన్ ప్రమీల గారు వ్యక్తిగత కార్యకలాపా లకు మొగ్గు చూపుతున్నారని అన్నారు.విద్యార్థులు ఏమైనా సమస్యలు విన్నవించుకోవాలంటే అందుబాటులో ఉండరన్నారు. వసతి గృహంలో అంతర్గత వ్యక్తులను నియమించుకోని విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టించడం జరుగుతుందన్నారు. వార్డెన్ ప్రమీల నిర్వహించాల్సిన విధులన్నీ ఆమె భర్త అనధికారికంగా హాస్టల్ లో విధులు నిర్వహిస్తున్నారని ఆరోపిం చారు. వంట పనులు కూడా ఒకరికి బదులుగా ఇంకొకరు చేస్తున్నారని అన్నారు. ఏఐఎస్ఎఫ్‌గా వసతి గృహ విద్యార్థుల సమస్యలు తెలుసుకు నేందుకు వెళ్తే,సమస్యలు ఎక్కడ గుట్టురట్టు అవుతాయో అనే భయంతో అనుమతి లేకుండా హాస్టల్ లోకి ప్రవేశించారని, పోలీస్ వారికి సమాచారం ఇచ్చి,ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మద్దిలేటి మీరు ఏ హాస్టళ్లకు వెళ్లకూడదని, వెళ్తే మీపై కేసులు మీ పైన కేసులు నమోదు చేయిస్తామని భయభ్రాంతులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మద్దిలేటి ముడుపులు తీసుకొని ఓకే వార్డెన్ కు రెండు లేదా మూడు హాస్టల్లో ఇంచార్జ్ గా ఇస్తున్నారని అన్నారు. ప్రమీల ,మద్దిలేటి సక్రమంగా విధులు నిర్వహించకుండా ఇతర కార్యకలాపాలకు పాల్పడుతూ, అవినీతికి తెరలేపుతున్నారని అన్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వీరిద్దరిని సస్పెండ్ చేసి వసతిగృహంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతంగా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.విజయేంద్ర, ఏఐఎస్ఎఫ్ నాయకులు షేక్షావలి వీరేంద్ర, గోవిందు, రమేష్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ధ్రువీకరణ పత్రాలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని కోడుమూరు శాసనసభ్యులు సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కుల, ఆదాయ, జనన మరణ తదితర ధృవీకరణ పత్రాలు అలాగే రేషన్ కార్డుకు సంబంధించినటువంటి పలు రకాల సేవలను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలు ఉచితంగా పొందవచ్చునని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా అర్జీదారులకు రకరకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోఏసీ రాముడు, తహసిల్దార్ శేష ఫణి, ఎంపీపీ బొంతల మునెప్ప, సి.బెళగల్ వైయస్సార్ పార్టీ నాయకులు తులసి రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎస్.ఎం భాష, ఎంపీటీసీ సభ్యులు ఈరన్న గౌడ్, కో ఆప్షన్ సభ్యులు హారున్, రఘు రెడ్డి, జడ్పిటిసి గిరిజోన్, యనగండ్ల తిమ్మప్ప, చింతమానుపల్లె మహానంది, బాయికాటి మద్దిలేటి తదితర వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీగా ముత్తమ్మ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిషత్ వైస్ ఎంపీపీ -1గా చిన్న

తుంబలం ఎంపీటీసీ ముత్తమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అశ్వత్థామ వెల్లడించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు వైస్ ఎంపీపీ ఎన్నిక జరిగింది. ముత్తమ్మకు మెజార్టీ ఎంపీటీసీ సభ్యులు మద్దతు తెలపడంతో వైస్ ఎంపీపీగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. వైస్ ఎంపీపీగా ఎన్నికైన ముత్తమ్మను వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ శ్రీ విద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి రఘురామ్, కో ఆప్షన్ సభ్యులు షేర్ ఖాన్ పటేల్, నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకన్న, గొర్రెల ఫెడరేషన్ జిల్లా డైరెక్టర్ కె యల్లప్ప, ఆయా గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మంత్రి అక్రమాలకు అధికారులు కొమ్ము కాస్తున్నారు

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు

సురేష్ ఆయన సోదరుడు ఆదిమూలపు సతీష్ లు నగరంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని దర్జాగా అనుభవిస్తున్నా వాటిని తిరిగి స్వాధీనం చేసుకోకుండా అధికారులు వారికి కొమ్ము కాస్తున్నారని సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం విమర్శిం చారు.మంత్రి ఆయన సోదరుడు ఆక్రమించుకున్న 15 ఎకరాల బుడ్డా బుడ్డి మసీదు మాన్యాన్ని ప్రభుత్వం స్వాధీ నం చేసుకొని, మంత్రి పదవి నుంచి ఆదిమూలపు సురేష్‌ను తొలగించాలని కోరుతూ గురువారం స్థానిక నగరపాలక కార్యాలయం ఎదుట సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు కే జగన్నాథం మాట్లాడుతూ మంత్రి ఆయన సోదరుడు 300 కోట్ల విలువైన భూమిని ఆక్రమించుకొని విద్యాసంస్థలు, క్రికెట్ స్టేడియాలు నిర్మించి వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. చివరకు రోడ్లను కూడా వదలడం లేదని చెప్పారు. సివిల్ సప్లై గౌడెన్, పలు పాఠశాలలకు వెళ్లే ఈ 80 అడుగుల రోడ్డులో 20 అడుగుల రోడ్డు నాక్రమించుకొని పార్కులు ఏర్పాటు చేసుకొని రోడ్డుపై తల్లిదండ్రుల విగ్రహాలను ప్రతిష్టించడం దారుణం అన్నారు. ప్రభుత్వ స్థలాల అక్రమణ ప్రత్యక్షంగా కనిపిస్తున్నప్పటికీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డుకి ఇరువైపులా వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న తోపుడు బండ్లు, చిన్న చిన్న బంకులను తొలగించి పేదల కడుపు కొడుతున్నారని ఆయన మండిపడ్డారు.సీపీఐ నగర కార్యదర్శి వి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మంత్రి ఆయన సోదరుడి భూకబ్జాలపై సీపీఐ ఆధ్వర్యంలో పలు దఫాలుగా ఆందోళలు చేస్తున్న కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలను తొలగించి రోడ్డుపై ప్రతిష్టించిన మంత్రి తల్లిదండ్రుల విగ్రహాలను తొలగించాలన్నారు. లేనిపక్షంలో మంత్రి ఆయన సోదరుడు భూకబ్జాలపై కరపత్రాలు వేసి విస్తృతంగా ప్రచారం చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ నాయకులు శ్రీనివాసులు,శ్రీనివాసరావు, మహేష్, బీసన్న, బాబయ్య, సురేష్, ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

బాలలహక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు



విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గురువారం స్థానిక బి.క్యాంప్ లోని చాంద్ ఓకేషనల్ జూనియర్ కళాశాలలో చైల్డ్ రైట్స్ అవగాహనా కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. గురువారం జరిగిన ఈ సదస్సు నుద్దేశించి జిల్లా బాలల పరిరక్షణ అధికారి టి.శారద మాట్లాడుతు సమాజంలో బాలల హక్కులను ఉల్లగించే సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలి అంటే ప్రతి పౌరుడు బాలల హక్కులను తెలుసుకొని, పరిరక్షించాల్సిన అవసరం ఎంతయినా ఉందని ఈ సందర్భంగా తెలిపారు, ముఖ్యంగా బాలలు తెలుసుకోవాల్సిన హక్కులు నాలుగు వాటిలో జీవించే హక్కు, బాగస్వామ్యపు హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు ఉందన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అయిన డి సుంకన్న మాట్లాడుతూ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు చైల్డ్ హెల్ప్ లైన్ కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కాల్ సెంటర్ 24 గంటలు (24/7) పిల్లల సంరక్షణార్థం కోసం పనిచే యడం జరుగుతుందన్నారు. అయితే దేశవ్యాప్తంగాబాలల సమస్య లను చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కాల్ సెంటర్ నెంబర్ 08518 231098 కాల్ చేయవలెనని తెలిపారు.బాలల సమస్యలను ఈ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్‌కి ఏ సమయంలోనైనా తెలుపగలరని చెప్పడం జరిగింది. అనంతరం ఐసిపి ఎస్ సోషల్ వర్కర్ ఎన్ నరసింహులు మాట్లాడుతూ పోస్కో యాక్ట్ 18 ఏళ్లలోపు పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుందన్నారు. 12 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలపై అత్యాచారానికి పాల్పడే నిందితులకు కఠినమైన శిక్ష అమలయ్యేలా ఈ చట్టాన్ని రూపొందించారు అని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్వేత కీర్తి, నాగ హుస్సేన్ పాల్గొనడం జరిగింది.

ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని ఎక్కడికి పంపుతున్నారు..?

విశాలాంధ్ర - కర్నూలు : వాలెంటీర్లు ఎవరు వారికి చట్టబద్ధత ఉందా, ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని ఎక్కడికి పంపుతున్నారని జనసేనా పాణ్యం ఇన్‌చార్జి చింతా సురేష్‌బాబు అన్నారు. గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బిర్లా కాంపౌండ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా నాయకులు పాణ్యం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చింతా సురేష్ బాబు మాట్లాడుతూ అసలు ఈ గ్రామ వాలంటీర్లు ఎవరు వాళ్లకు చట్టబద్ధత ఏది అని ప్రశ్నించారు. వాలంటరీల ముసుగులో కొంతమంది వైసీపీకి చెందిన నాయకులు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేయడం సిగ్గుచేటు వాళ్లు అసలైన వాలంటరీలు అయ్యి ఉంటే ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి పైన పోరాడే వాళ్ళని తెలిపారు. అసలు ఈ వాలంటరీల వ్యవస్థ ఎవరి ఆధీనంలో పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని ఎక్కడ భద్రపరుస్తున్నారు జగన్ మోహన్ రెడ్డికికి సమాధానం చెప్పే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. 5000 రూపాయలకు వాలంటరీ ఉద్యోగం అని చెప్పి జగన్ మోహన్ రెడ్డి యువత జీవితాలను నాశనం చేస్తున్నాది నిజం కాదా ఒక్కసారి వాలంటరీలు దీన్ని ఆలోచించాలని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రామ వాలంటీలను పర్మినెంట్ చేసే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు. కాగ్ నివేదిక ప్రకారం 1 లక్ష 8 వేల కోట్లు ఎక్కడికి వెళ్లాయని పవన్ కళ్యాణ్ అడిగితే దానికి సమాధానం చెప్పకుండా మీ పనికిమాలిన మంత్రులతో ప్రెస్ మీట్లు పెట్టించి వ్యక్తిగత దూషణకు దింపుతున్నారే సిగ్గుగా అనిపించడం లేదా జగన్ మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు.వాలంటరీ వ్యవస్థ పై మాకు ఎటువంటి అభ్యంతరం లేదు కానీ అందులో ఉన్న కొంతమంది మాత్రమే ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు పోకుండా భద్రత ఎక్కడుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

18న రౌండ్ టేబుల్ సమావేశాలు

విశాలాంధ్ర - కర్నూలు : రైతులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ తరహాలో ఒక ఎకరాకు 10వేల రూపాయలు సాగు కొరకు పెట్టుబడికి డబ్బులు ఇవ్వాలని, రైతుల కున్న అప్పులలో ప్రతి రైతుకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన అన్ని నియోజక వర్గాలు మరియు మండల కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.లక్ష్మిరెడ్డి,కె.జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల అప్పులు గత పది సంవత్సరాల్లో విపరీతంగా పెరిగాయి వ్యవసాయం చేస్తే అప్పులు పెరుగుతున్నాయి. వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఒక ఎకరాకు 10వేల రూపాయలు చొప్పున సాగు కొరకు పెట్టుబడిగా ఇస్తున్నారు.మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పద్ధతిని పాటించాలి. రైతులకు ఉన్న అప్పులలో ప్రతి రైతుకు 2 లక్షల రూపాయలు రుణ మాఫీ చేయాలి. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేసి సాగు ఖర్చు తగ్గించాలన్నారు. వ్యవసాయ పరపతి సంఘాలలో కంప్యూటీకరణ చేయాలి. ఈ విధానం వలన రైతులకు సహకార సంఘాలపై మరింత నమ్మకం పెరుగుతుంది. పారదర్శకత ఉంటుంది. తక్షణమే ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని ఈనెల 18వ తేదీన జరిగే రౌండ్ టేబుల్ సమావేశాలను జయప్రదం చేయాలన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - కర్నూలు : ఈ నెల 15,16 తేదీలలో శ్రీకాకుళంలో జరగబోయే 10వ రాష్ట్రస్థాయి ఉషా సబ్ జూనియర్, జూనియర్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్టుకు జిల్లా జట్టుకు గురువారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు జిల్లా అధ్యక్షులు గూడూరు గోపాల్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉషా సంఘం అధ్యక్షులు గూడూరు గోపాల్ విచ్చేసి మాట్లాడుతూ క్రీడాకారులు అభినందిస్తూ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలో పథకాలు సాధించాలని జాతీయ స్థాయికి ఎన్నికై జిల్లాకు మంచి పేరు తీసు కురావాలన్నారు. శాన్షు ఈవెంట్ లో బాలికలు,కె వెన్నెల,ఆర్ శ్రీ లక్ష్మి,ఆర్ స్నేహ,బి వర్షిక, బాలుర,టి పవన్,ఆర్ తేజేంద్ర,కె యశ్వంత్,ఎం రిషి మహేందర్,వి అభినవ్,ఎన్ వినయ్,ఎస్ఎం సాదిక్,ఎన్ వేదాన్ష్ కృష్ణ,ఎస్ఎం జాదు బాషా,ఎస్ఎం సాధు బాషా,వై కార్తీక్,టి చరణ్ తేజ,జి ఉదయ్ కుమార్, తాలు ఈవెంట్స్‌లో టి జై రామ్ తేజ,టి సాయి ఆకాష్, మేనేజర్ గా చిన్న శ్రీనివాసులు,శిక్షకులుగా క్రాంతి,పాల్గొన్నారు.

ప్రభుత్వం సాగు సహాయం పదివేల ఇవ్వాలి

విశాలాంధ్ర - గోనెగండ్ల : తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా మన రాష్ట్రంలో కూడా సాగు సహాయం పదివేల రూపాయలు ఇవ్వాలనీ, వ్యవసాయ లాభసాటిగా ఉండాలంటే కచ్చితంగా డాక్టర్ స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి తీరాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.పంపన్నగౌడ్ అన్నారు. గురువారం ఏపీ రైతు సంఘం జిల్లా సమితి పిలుపుమేరకు గోనెగండ్ల బస్టాండ్ నుండి ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి నాగప్ప అధ్యక్షత వహించారు.ఈ దర్నా నుద్దేశించి పంపన్న గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఆత్మహత్యలలో మన రాష్ట్రం మూడో స్థానం ఉందని వీరిలో అత్యధికులు పేద రైతులు, కౌలు రైతులే అని ఇప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మభ్యపెట్టి మోసం చేయడం జరుగుతుందే తప్ప ఎక్కడ కూడా కనీస మద్దతు ధరలకు రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేకపోతున్నారని తెలిపార్చు తక్షణమే రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో మన రాష్ట్రంలో కూడా ప్రతి రైతుకు సాగు సాయం ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వాలని, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతన్న ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి మునుస్వామి రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు, జైరామ్, ఎర్రన్న పి.ఈరన్న కాశీమన్నా, ఈ.ఈరన్న జంపన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ముళ్ళ పొదలు

విశాలాంధ్ర - దేవనకొండ : రోడ్డు ప్రకన్న పెరిగన ముళ్ళ పొదలు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి.మండల పరిధిలోని దేవనకొండ-బంటుపల్లి,దేవనకొండ -జిల్లెలబుడకల , కరివేముల-తెర్నేకల్ ,కొత్తపేట-తెర్నేకల్ వెళ్ళే రహదారులలో రోడ్డు కి ఇరువైపుల ఉన్న చెట్లు రోడ్డుపైకి విస్తరించడంతో ఎదురెదురుగా వచ్చే వాహనదారులు ప్రమాదాలకు గురై అవకాశం ఉంది.అసలే చిన్న రోడ్ల అటువైపు,ఇటువైపు ముళ్ళ చెట్లు రోడ్డుని కప్పేయడంతో రాత్రివేళలో ప్రయాణం మరింత ఇబ్బందిగా ఉంటుందని ,ముళ్ళ పొదలను తొలగించి ప్రమాదలు జరగకుండా చుదాలని వాహనదారులు వాపోతున్నారు.